రైతును పీక్కుతింటున్న రాబందు సర్కార్

- మాటలు కోటలు దాటుతున్నయ్
- చేతలు గడపే దాటడం లేదు
- రైతుబంధు సాయం ఎగ్గొట్టారు
- ధాన్యం బోనస్ బోగస్ అయింది
- రుణమాఫీ పేరిట రైతులకు మోసం
- అన్నదాతలకు అన్నింటా తీరని నష్టం
- రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం
- రాఘవాపూర్‌లో వడ్ల కొనుగోళ్ల పరిశీలన

సిద్దిపేట, నవంబర్ 6: రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వం కాదని, రాబందుల సర్కార్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నయ్, చేతలు గడపే దాటడం లేదు' అని ధ్వజమెత్తారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామన్నారు. కానీ, ప్రభుత్వం సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన వడ్లన్నీ దళారుల పాలయ్యాయి' అని విమర్శించారు. రాఘవపూర్‌లో 4-5 వేల క్వింటాళ్ల వడ్లను ఇప్పటికే స్థానిక రైస్ మిల్లులకు, దళారులకు రైతులు అమ్ముకున్నారని చెప్పారు. అబ్బుల దేవయ్య అనే రైతు 92 క్వింటాళ్ల వడ్లు కల్లంలో పోసి నెల రోజులు ఎదురుచూసి, కొనే దిక్కులేక క్వింటాకు రూ.1,900 చొప్పున తక్కువ ధరకే అమ్ముకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రైతుకు క్వింటాకు రూ.420కి పైగా నష్టం వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ఇస్తానన్న బోనస్‌తో కలిపితే రూ.81 వేలు ఈ ప్రభుత్వ చేతగానితనంతో ఆ రైతుకు నష్టం జరిగిందని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో మాటలు చెప్పారని, కనీసం ఒక్క మంత్రి అయినా ఇప్పుడు వడ్ల కల్లాలకు పోయి ఏంటి పరిస్థితి అని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. బోనస్ ఇవ్వకుండా, వడ్లను కొనకుండా రైతులకు అన్ని విధాలుగా రేవంత్‌రెడ్డి సర్కార్ నష్టం చేసిందని విమర్శించారు.

కలుపుకాక ముందే రైతుబంధు ఇచ్చిన కేసీఆర్

నాడు కేసీఆర్ ప్రభుత్వం కలుపు కాకముందే రైతుబంధు పైసలు ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. సకాలంలో ఎరువులందించి పంట కొయ్యకముందే గన్నీ బ్యాగులు తెచ్చి మిల్లులతో సమన్వయం చేసి పంటను కొనుగోలు చేసిందని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, రేవంత్‌రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగబెట్టిండు.. బోనస్ బోగస్ చేసిండు, వడ్లు కొనే దిక్కులేని పరిస్థితి చేసిండు. రూ.2 లక్షలు రుణమాఫీ రాఘవపూర్‌లో సగం మందికి ఇంకా కాలేదు అని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 30 శాతం వడ్లను రైతులు దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారని చెప్పారు.

ఒకటి ఒట్లు, రెండు తిట్లు!

రేవంత్‌రెడ్డి సర్కార్‌లో రెండే మంచిగా జరుగుతున్నాయి.. ఒకటి ఒట్లు, రెండు తిట్లు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎవరైనా ఏదైనా అడిగితే తిట్టుడు.. నమ్మతలేరు అనుకొని దేవుని మీద ఒట్లు పెడుతున్నారని చెప్పారు. పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా అని కనిపించిన ప్రతి దేవుడి మీద ఒట్టు పెట్టిండు, ఓట్లు డబ్బాలో వేసుకున్నాక మోసం చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఉండగా దవాఖానకు పోతే కేసీఆర్ కిట్టు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు ఇచ్చి కడుపునిండా అన్నం పెట్టి తల్లిని, పిల్లను ఇంటి దగ్గర దించిపోయినట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్ కిట్టు, ఆడబిడ్డలకు చీరలు బంద్ పెట్టిండు. రూ.4 వేలు పెన్షన్ ఇస్తా అని చెప్పి, కేసీఆర్ ఇస్తున్న రూ.2 వేల పెన్షన్ కూడా రెండు నెలలు ఎగబెట్టిండు. ముసలోళ్ల పెన్షన్ కూడా ఎగబెట్టిన పుణ్యాత్ముడు రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు అని హరీశ్‌రావు తెలిపారు. నువ్వు బర్త్‌డే జరుపుకుంటే మాకు కంటగింపు ఏం లేదు.. కానీ, ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు.

రేవంత్‌రెడ్డే దేవుని ముందు ముక్కు నేలకు రాయి

యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి మీద ఒట్టు పెట్టి, అటు సూర్యుడు ఇటు పొడిసినా పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తానని మాట తప్పినందుకు తప్పయిందని దేవుడి ముందు ముక్కు నేలకు రాయి.. రేవంత్‌రెడ్డే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలకుడే పాపాత్ముడైతే ఆ రాజ్యానికి అరిష్టం అయితదంట.. నువ్వు ముఖ్యమంత్రివి, నువ్వే దేవునిమీద ఒట్టేసి మాటతప్పితే ప్రజలకు ఏమైనా నష్టం జరుగుతదని అన్నారు. ఇంకా నాలుగేండ్ల సమయం ఉంది ప్రజలకు మంచి చెయ్యి, కానీ ఇట్లా మోసం చేస్తే మాత్రం బీఆర్ఎస్ తరపున విడిచిపెట్టబోమని హెచ్చరించారు.

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

మద్దతు ధరకు వడ్లు కొనండి

ఇప్పటికైనా మిల్లర్లతో సమన్వయం చేసుకొని మద్దతు ధరకే వడ్లు కొనాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఒక్క కిలో అయినా సన్న వడ్లను కొన్నారా? అని ప్రశ్నించారు. వానాకాలం, యాసంగి పంటలకు ప్రభుత్వం రైతులకు బాకీపడ్డ ఎకరాకు రూ.15 వేల రైతుబంధును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్న వడ్లకు 48 గంటల్లో డబ్బు చెల్లించి రైతులకు కొంత ఊరట ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పైన సీఎం రేవంత్ ఒట్లకు మొక్కాలే అని ఎద్దేవా చేశారు.

రైతుబంధు ఇవ్వాల్సిందే.. రుణమాఫీ చెయ్యాల్సిందే..

'రైతుబంధు ఇవ్వాల్సిందే, రుణమాఫీ చెయ్యాల్సిందే, పంట కొనాల్సిందే.. అప్పటి వరకు నిన్ను విడిచి పెట్టం' అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదని హితవు పలికారు. కరెంటు కూడా సరిగా ఉండటం లేదని, మోటర్లు కాలుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో యాసంగి పంట వెయ్యడానికే రైతులు భయపడుతున్నారని చెప్పారు. ఏఐసీసీ ట్విట్టర్‌లో తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నామని పెట్టుకుంటున్నారని, ఎక్కడైనా 24 గంటల కరెంటు వస్తుందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ అంతా 15 గంటలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వడం లేదని, రూ.7,500 ఉంటే 5,500కే దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

లోకం పోకడ



- 9న మలేషియాకు కేటీఆర్

మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరుకానున్నారు. మైటా ప్రతినిధులు బుధవారం కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేండ్ల క్రితం మైటాను ప్రారంభించగా.. ఈ నెల 9న దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నది. దీంతో కేటీఆర్ మలేషియాకు వెళ్లనున్నారు.

ఢిల్లీకి మూటలు మోసుడు కాదు..

రైతుల గోస చూడు

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ హితవు

హైదరాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఢిల్లీకి మూటలు మోసుడు కాదు.. రైతుల గోస చూడమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలు చేయడం మినహా సీఎం ఒరగబెట్టిందేమీ లేదని ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు. కాగా ఎంబీసీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని ఎంబీసీ సంచార జాతుల సమితి అధ్యక్షుడు నిర్మల వీరన్న కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి.. బీసీ, ఎంబీసీ, సంచార కులాల సమస్యలపై చర్చించారు.

సోయా కొనుగోళ్లు చేపట్టాలని రైతుల ధర్నా

సోయా పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని అంతర్రాష్ట్ర రహదారి 353బిపై రైతులు ధర్నా నిర్వహించారు. బేల సబ్ మార్కెట్ యార్డుకు రైతులు సోయాను తీసుకురాగా.. అధికారులు కొనుగోళ్లను నిరాకరించడంతో రోడ్డుపై బైఠాయించారు. -బేల

తిరగబడ్డ తర్నికల్ రైతులు

జాగీర్దార్లతో కలిసి కొందరు అక్రమార్కులు భూవిక్రయాలకు తెరలేపడంతో నాగర్‌కర్నూల్ జిల్లా తర్నికల్ రైతులు తిరగబడ్డారు. తమ భూముల జోలికొస్తే ఊరుకునేదిలేదంటూ వంటావార్పు చేసుకుంటూ ఆందోళన నిర్వహించారు. -కల్వకుర్తి

పత్తి కొనుగోలు చేయాలని ధర్నా

తేమ ఎక్కువగా ఉందనే సాకుతో పత్తిని కొనుగోలు చేయడం లేదంటూ నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డలోని సీసీఐ కేంద్రం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. -చండూరు

మోసపోయి గోస పడుతున్నం

- ప్రభుత్వం వడ్లు కొంటదన్న నమ్మకం లేదు
- ఎర్రబెల్లితో గుడిబండతండా రైతుల ఆవేదన

తొర్రూరు, నవంబర్ 6: 'కాంగ్రెస్ నాయకుల హామీలతో మోసపోయినం.. ప్రభుత్వం వచ్చి 11 నెలలైనా హామీలు అమలు చేయకపోవడంతో గోసపడుతున్నం' అని గుడిబండతండా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుడిబండ తండాకు బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెళ్తుండగా తండా రైతులు ఆయన వాహనాన్ని ఆపి సమస్యలను ఏకరువు పెట్టారు. ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వకపోగా, కనీసం మద్దతు ధర కూడా ఇస్తలేదని తెలిపారు. అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తమని చెప్పగానే మోసపోయి ఓట్లేశామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లితో పలువురు రైతులు మాట్లాడిన వివరాలు ఇలా...

ఎర్రబెల్లి: ధాన్యానికి ఎంత పడుతాంది రేటు?

రైతు: క్వింటాల్‌కు రూ.2050 సార్

ఎర్రబెల్లి: అంటే తడిసిన వడ్లు కూడా కొంటున్నరా?

రైతు: ప్రైవేట్ వాళ్లు వచ్చి కూడా తీసుకొని పోతాండ్రు. వీళ్లేమో వడ్లు తడిసినయ్.. తేమ ఎక్కువ ఉందని కొంటలేరు.

ఎర్రబెల్లి: గవర్నమెంట్ తీసుకుంట లేదా?

రైతు: మా దగ్గర ధాన్యం కేంద్రాలు ఓపెన్ చేయలేదు. ప్రైవేట్ వ్యాపారులే కొంటాండ్రు.

ఎర్రబెల్లి: బయట అమ్మితే బోనస్ నష్టపోరా?

రైతు: వడ్ల సెంటర్లు ఓపెన్ చెయ్యనే లేదు. ఏం చేయాలె సారు.

ఎర్రబెల్లి: తడిసినవన్నీ ఎండబెట్టలే.. తాలు తియ్యాలే అట్లయితే బోనస్ రూ.500 ఇస్తరట.

మరో రైతు: రైతుబంధు ఇస్తలేదు.. బోనస్ రూ.500 ఇస్తరనే నమ్మకం లేదు.

ఎర్రబెల్లి: తాలుబట్టి ఎండబెడితే బోనస్ రాదా?

మరో రైతు: కాదు సార్.. తాలుతోనే మాకు తూకంలో కలిసి వస్తుంది. అదే మాకు లాభం సార్.

మహిళ రైతు: మాకు అంతా లాసే రుణమాఫీ లేదు. రైతుబంధు లేదు.. సార్

ఎర్రబెల్లి: పట్టపట వాళ్లకు ఓట్లు ఏస్తిరిగా?

రైతు: మీకెట్ల వేస్తిమో వాళ్లకు అట్లే వేసినం సారు.

ఎర్రబెల్లి: నన్ను, కేసీఆర్ గారిని ఓడ గొడితిరి.. కేసీఆర్ పంటలకు నీళ్లు ఇచ్చే, 24 గంటల కరెంటు, రైతుబంధు సాయం చేసిండ్రు. అయినా ఓడగొడితిరి.

మరో రైతు: కాదు సార్, ఒకేసారి రుణమాఫీ చేస్తే ఏమీ కాకపోవు.

ఎర్రబెల్లి: మహిళలకు రూ.2500 వస్తున్నయా?

మహిళ రైతు: రైతుబంధే వస్తలేదు. రూ.2,500 ఎక్కడ ఇస్తాండ్లు సారు.

గుడిబండ తండాలో రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సాగు సన్నగిల్లింది!

- నిరుటి కంటే 4 శాతం తగ్గిన పత్తి ఉత్పత్తి
- ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి
- 6% పైగా పడిపోయిన బియ్యం ఉత్పత్తి
- పంట ఉత్పత్తుల అంచనా నివేదికలో వెల్లడి
- పంటల కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- నేటికీ ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు

హైదరాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): పత్తి రైతు చిత్తవుతున్నాడు. ఊహించని విధంగా పంట దిగుబడి తగ్గిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయాడు. నిరుడుతో పోల్చితే 4శాతం వరకు (3 లక్షల బేళ్లు) పత్తి ఉత్పత్తి తగ్గినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. 2024-25కు సంబంధించి పంట ఉత్పత్తుల మొదటి అంచనాలను విడుదల చేసింది. నిరుడు 51 లక్షల బేళ్లకుపైగా పత్తి ఉత్పత్తి కాగా ఈ ఏడాది 48 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయినట్టు అంచనా వేసింది. నిరుడుతో పోల్చితే సాగు కూడా 2శాతం తగ్గినట్టుగా పేర్కొన్నది. నిరుడు 45 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా ఈ సీజన్‌లో 43.76 లక్షల ఎకరాలకే పరిమితమైంది.

ఎకరానికి 3-4 క్వింటాళ్లే

ఈ ఏడాది భారీ, అకాల వర్షాలు పత్తి రైతును భారీగా దెబ్బతీశాయి. మొదట్లో వర్షాలు పడకపోవడంతో ఇబ్బంది పడిన పత్తి రైతులు ఆ తర్వాత భారీ వర్షాలతో ఇబ్బంది పడ్డారు. ఈ ప్రభావం పత్తి దిగుబడిపై స్పష్టంగా కనిపిస్తున్నది. సాధారణంగా ఎకరానికి 8-10 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కానీ ఈ సీజన్‌లో 3-4 టన్నులు మాత్రమే వచ్చిందని రైతులు వాపోయారు.

ప్రకృతి పగ..సర్కారు నిర్లక్ష్యం

ఈ ఏడాది పత్తి రైతులకు దెబ్బ మీద దెబ్బ పడింది. ఓ వైపు ప్రకృతి పగపడితే.. మరో వైపు సర్కారు నిర్లక్ష్యం రైతును ఇబ్బంది పెట్టింది. తొలుత వర్షాభావ పరిస్థితులు, ఆపై భారీ వర్షాలతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. ఆ తర్వాత పత్తి కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులకు మరింత శాపంగా మారింది. నష్టపోయిన పంట పోగా చేతికొచ్చిన కాస్తో కూస్తో పంటను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. మార్కెట్లో పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ.7521 ఉండగా, ప్రైవేటు వ్యాపారులు రూ. 5500 నుంచి రూ. 6500కు మాత్రమే పత్తిని కొనుగోలు చేశారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలున్నాయి. 25 లక్షల టన్నులు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 11వేల టన్నుల పత్తిని మాత్రమే సీసీఐ కొనుగోలు చేసింది.

పత్తి పంటను పీకేస్తున్న రైతులు

నష్టాలను తగ్గించుకునేందుకు రైతులు తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నారు. రెండు సార్లు పంట వచ్చే అవకాశం ఉన్నా... తొలి కాతకే పత్తి పంటను తొలగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సగానికి పైగా రైతులు పత్తి పంటను తొలగించినట్టు తెలిసింది. ఇకపై పంటను ఇలాగే ఉంచితే ఆత్మహత్యే శరణ్యమవుతుందన్నారు.

తగ్గిన బియ్యం ఉత్పత్తి

ఈ ఏడాది పత్తి రైతుల మాదిరిగానే ధాన్యం రైతులు కూడా గోస పడుతున్నారు. నిరుడుతో పోల్చితే ఈ వానకాలంలో బియ్యం ఉత్పత్తి 6శాతానికిపైగా తగ్గినట్టు వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ మేరకు 2023-24 వానకాలంలో 98 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి కాగా 2024-25 వానకాలంలో ఇది 92 లక్షల టన్నులకు పడిపోయినట్టు తెలిపింది. అంటే సుమారు 6 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి తగ్గడం గమనార్హం. గత సీజన్‌లో 66 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా ఈ సీజన్‌లో 65.4 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగైంది.

PUBLIC NOTICE

The public at large is hereby informed that, **M/s Vision Resorts, Rep. by its managing partner, Having its office at H.No. 3-6/9, Narsingi Heights, Gandipet Mandal,Rangareddy District, Telangana - 500 089 had filed C.O.P. No.45 of 2024 before the Hon'ble Special Court For Trial and Disposal of Commercial Disputes, Rangareddy District at L.B.Nagar against Sri.Ganta Rajasekhar Rao** for granting temporary injunction in favour of M/s.Vision Resorts and against Sri.Ganta Rajasekhar Rao, restraining the said Sri.Ganta Rajasekhar Rao, his men, representatives, family members, friends, employees and any person acting for and on behalf of the said Sri.Ganta Rajasekhar Rao from selling, transferring, alienating, Changing nature of property or creating third party right in any manner whatsoever with respect to the Scheduled of Property mentioned below till the disposal of arbitral proceedings. **The Hon'ble Court while observing that M/s Vision Resorts is absolute owner and purchaser of the schedule property,** issued urgent notice to Sri. Ganta Rajasekhar Rao, and directed for further hearing on 11.11.2024.

The public at large are hereby cautioned to be aware that **Sri.Ganta Rajasekhar under no such circumstances can represent M/s.Vision Resorts and cannot deal with the schedule property,** and any person dealing with Sri. Ganta Rajasekhar Rao in relation to the below mentioned schedule of property is doing so at their own risk, costs and consequences. All those and such of the act/s of Sri.Ganta Rajasekhar Rao, who may do any act in relation to the Firm, allegedly representing the Firm - **M/s. Vision Resorts will have no bearing and will not bind the Firm – M/s Vision resorts and the Firm will not be accountable for any such of those acts.**

SCHEDULE OF PROPERTY

All that the undivided share in the dry Agricultural Land admeasuring Ac. 222-00 Gts in survey Nos. 123, 124, 125, 126, 143, 144, 145, 146, 147, 148, 149, 150, 152, 152/A, 152/AA, 153, 154 situated in Sultanpally Village and Grampanchayat, Shamshabad Mandal (Previously Chevella Mandal), Ranga Reddy District, Telangana.

THOOM SRIDEEP RAO, AVINASH REDDY MAMIDI, RAJAN PALAKURTHI BENDI RAVI TEJA, KAPIL PALAKURTHI, GOVINDRAJ PARLERLA,
Advocates, #101, First Floor,Shanthi Sadan Enclave, NBT Nagar, RoadNo.12, Banjara Hills, Hyderabad, Telangana- 500034, Cell: +91 97058 75020